# రోడ్ల విస్తరణ పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలి

◆వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** వనపర్తిలో జిల్లాలో చేపడుతున్న రోడ్ల విస్తరణ పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ సంబందిత అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మంది రంలో రోడ్ల విస్తరణ పనులపై మున్సిపల్, విద్యుత్, ఆర్ అండ్‌బీ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబం ధనల ప్రకారమే రోడ్ల విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేయాలని, పనులను వేగవంతం చేసేం దుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపటాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో చేపడు తున్న విద్యుత్ స్థంభాల ఏర్పాటు పనులపై, అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్, మీటర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ దేశ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ నాగేంద్ర కుమార్, ఈఈ, టీపీఎస్ మున్సిపల్ డీఈలు, ఏఈలు, ఎస్ఐ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# బీఆర్ఎస్ నుండి వనపర్తి జడ్పీ ఛైర్మన్ అవుట్?

- ◆ పార్టీ, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడంటూ అధిస్టానం సీరియస్..
- ◆ ఒకసారి అవకాశం ఇచ్చి చూద్దామన్న మంత్రి నిరంజన్‌రెడ్డి..
- ◆ వద్దేవద్దంటూ ముక్తకంఠంతో వ్యతిరేకించిన జడ్పీటీసీలు, ఎంపీపీలు..
- ◆ జడ్పీ ఛైర్మన్‌గా ఎన్నికైన 2నెలల నుండే అసమతిరాగం..
- ◆ అంబర్‌పేట జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముసలం..
- ◆ ఈనెల 5వ తేదీన జడ్పీ సమావేశంలో మరింత ముదిరిన వివాదం..
- ◆ మంత్రి ప్రసంగానికి అడ్డుపడడంపై జడ్పీ ఛైర్మన్ పై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం..
- ◆ పార్టీ కార్యక్రమాలకు పిలవద్దు.. ఫ్లెక్సీల్లో ఫోటో పెట్టవద్దు..
- ◆ సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లండి
- ◆ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షునికి ఆదేశాలు
- ◆ వచ్చే జూన్ తరువాత అవిశ్వాసం ఉండే అవకాశం..



వనపర్తి జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ నుండి దాదాపువనపర్తి జిల్లా పరిషత్ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డిని బహిష్కరించినట్లే తెలుస్తుంది. పార్టీ,ప్రభుత్వ వ్యతిరేక విధా నాలకు పాల్పడుతున్నాడంటూ గత 3 సంవత్సరాలుగా వివా దం కొనసాగుతుంది. పార్టీ ఇచ్చిన పదవిలో ఉంటూ పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగిస్తున్నారని జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల్లో చర్చ కొనసాగుతుంది. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నియోజక వర్గంలోని పలు మండలాల్లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాలోని ఎంపీ పీలు, జడ్పీటీసీ లు పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు దాదాపు 100మందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మే ళనంలో కార్యక్రమంపై చర్చ అనంతరం జడ్పీ ఛైర్మెన్ వ్యవహారశైలిపై చర్చ కొనసాగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ ఎస్‌లో చేరిక సంద ర్భంగా లోక్‌నాథ్ రెడ్డి మున్సిపల్ ఛైర్మెన్ లేదా, మార్కెట్ ఛైర్మెన్ ఆశించి పార్టీలో చేరారు. అయినప్పటికీ వనపర్తి మండల నాయకత్వం వద్దు అన్నప్పటికీ జడ్పీ ఛైర్మెన్‌గా అవకాశం కల్పించానని మంత్రి నాయకులకు చెప్పినట్లు తెలిసింది.జడ్పీఛైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డికి ఒక అవకాశం ఇచ్చి చూద్దామా? జిల్లా పార్టీ అధ్యక్షులు, రైతు బంధు జిల్లా అధ్యక్షులతో పాటు మరో ముగ్గురు అతనితో ఒకసారి చర్చలు జరపాలని నాయకులకు మంత్రి సూచించగా అక్కడే సమావేశంలో ఉన్న ఎంపీపీ, జడ్పీటీసీలు చర్చలు వద్దేవద్దు అంటూ పెద్దఎత్తున వ్యతిరేకించారు. దీంతో మీ నిర్ణయమే నానిర్ణయం అంటూ మంత్రి నాయకుల నిర్ణయానికి వదిలే శారు. జడ్పీ ఛైర్మెన్‌గా ఎన్నికైన రెండు నెలల నుండే ఆయనలో అసమతి రాగం వినిపి స్తున్నారని హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బాగంగా మంత్రి నిరంజన్ రెడ్డికి అంబర్‌పేట కార్పోరేటర్ ఇన్చార్జ్ బాద్యత పార్టీ ఇచ్చింది అప్పట్లో లోక్‌నాథ్‌రెడ్డి ప్రచారానికి హాజరుకాకుండా పార్టీ పట్ల అనుచితంగా ప్రవర్తించారనినాయకులు సమావేశందృషికి తీసుకువచ్చారు. అయినప్పటికీ గతకొన్ని రోజులుగా నియోజకవర్గంలో, జిల్లాలో తను ఇష్టానుసారంగా పర్యటిస్తూ, పార్టీ ప్రభుత్వాన్ని కించపరిచే విధంగా ప్రసంగిస్తుడడం పట్ల అధిష్టానం దృష్టి సారించింది. 5వ తేదీన వనపర్తి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈసమా వేశానికి మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులనుపల్లె దవఖానాలకు కేటాయించే విష యమై ప్రసంగిస్తుండగా మంత్రి ప్రసంగానికి జడ్పీ ఛైర్మెన్ అడ్డుతగిలారు. కలెక్టర్ పైఅనుచిత వాఖ్యలు చేయడంతోపాటు అధికారులపై కేసులు పెట్టిస్తా, జైలుకు పంపిస్తా అంటూ వ్యాఖ్యలు చేయడంపై జిల్లాలో పెద్దఎత్తున చర్చ జరిగింది. ఆసమావేశంలో మధ్యలోనే మంత్రి వెళ్లిపోవడంతో ఎంపీపీ, జడ్పీటీసీల్లో చర్చ మొద లైంది. అప్పటి నుండి పార్టీ, ప్రభుత్వ కార్యాక్రమాలకు జడ్పీ ఛైర్మెన్‌అంటిముట్టనట్లుగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల మామిడిమాడలో జరిగిన ఒక విందులో కూడా మంత్రిపై జడ్పీ ఛైర్మెన్ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుతెలిసింది. గతంలో 7,8 పర్యయాలు మంత్రితో జడ్పీ ఛైర్మెన్ విభేదించి లోపటింట్లో కాంప్రమైజ్ అయినప్పటికీ మళ్లీ కొన్ని రోజులకు అలాగే పాత పద్దతిలోనే వ్యవహరించడం పై పలుమార్లు ఎంపీపీ, జడ్పీటీసీలు, జిల్లా నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లా ఒక దశలో చెప్పాలంటే జడ్పీ ఛైర్మెన్ స్వపక్షంలోనే విపక్షంలా పంటికింది రాయిలాతయారయ్యాడు. ఈ సంఘటనలు అన్నింటినీ నెమరు వేసుకుంటూ మంగళవారం రాత్రి చర్చ కొనసా గడంపై నాయకులంతా జడ్పీ ఛైర్మెన్‌ను పార్టీ నుండి దూరం చేయాలని కోరగా పార్టీ కార్యక్రమాలకు అతన్ని పిలవకుండా ఫ్లెక్సీల్లో ఫోటో కూడా పెట్టవద్దు అంటూ జిల్లా అధిష్టానం అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది.ఈ చర్చ,జడ్పీ ఛైర్మెన్ వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టుయాదవ్‌కు సూచించనట్లు సమావేశానికి హాజరైనకొందరు నాయకులు తెలిపారు.కొత్త చట్టంప్రకారం4 సంవత్సరాల తరువాతజడ్పీ ఛైర్మెన్ పదవికి అధిష్టానం తీర్మానం పెట్టే నిబంధన ఉండడంతో వచ్చే 2023 జూన్‌లో4 సంవత్సరాలు పూర్తి అయ్యేఅవకాశం ఉన్నందున జూన్ తరు వాత వనపర్తి జడ్పీ ఛైర్మెన్‌పై అధిస్టానంవెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా గుడ్‌మార్నింగ్: ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



ప్రజల వద్ద సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**బిజినేపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగసానిపల్లిలో బుధవారం గుడ్‌మార్నింగ్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు, పింఛన్లు మంజూరు చేయాలని అత్యధికంగా వినతులు విన్నవించారు. అలాగే గ్రామంలో మురుగు కాల్వల నిర్వహణ అధ్వానంగా ఉండడంతో రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు కొందరు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా గ్రామంలో వేసిన సిసి రోడ్లు నాణ్యతగా వేయకుండా సంబంధిత కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నుండి అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సాంకేతిక కారణాలతో పింఛన్ కట్ అయిన వారిని గుర్తించి వారికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంవచ్చాక బడుగు,బలహీన వర్గాల బతుకుల్లో వెలుగులు వచ్చాయన్నారు. ప్రజల సంక్షేమం కోసమే గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కొందరు రాజకీయ లబ్ధికోసం అసత్య ప్రచారాలు చేసి ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్నారని అలాంటి వారి మాటలను నమ్మవద్దని అన్నారు. గతంలో 30 ఏళ్ల పాలనలో ప్రతిపక్ష నాయకులు ఏం చేశారో మీకందరికి తెలుసన్నారు. ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో సీఎం కెసిఆర్ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని వివరించారు. ప్రతిపక్ష నాయకులు మాయమాటలు నమ్మితే నట్టేట ముంచుతారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ కిరణ్, రైతుబంధు మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, తహసిల్దార్ అంజిరెడ్డి, ఎంపిడిఓ కృష్ణయ్య, రాములు నాయక్, పిఎసిఎస్ ఛైర్మన్ బాలరాజుగౌడ్, టిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ మూడవ రామునాయక్, సురభి శేఖర్‌రావు, సురభి మహేష్‌రావు, గౌతమి శ్రీనివాసులు, నాగరాజు, రాజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

## మన ఇసుక వాహనం సేవలు సద్వినియోగం చేసుకోవాలి



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 28 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ ప్రజలు మన ఇసుక వాహనం సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ తన చాంబర్‌లో మన ఇసుక వాహనం నడుస్తున్న తీరుతెన్నులపై మైన్స్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షిస్తూ నారాయణపేట జిల్లాలో మన ఇసుకవాహనం ద్వారా నిర్మాణ రంగాలకు ఇసుక సరఫరా ప్రారంభించిన తర్వాత మంచి సత్ఫలితాలు ఇస్తున్నట్లు తెలిపారు. దీనిని మరింత విస్తరించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఏడి మైన్స్ అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు తమ గృహనిర్మాణ అవసరాలకు మన ఇసుక వాహనం ఆన్‌లైన్ ద్వారా అవసరమైన ఇసుక బుక్ చేసుకుంటే బుక్ చేసుకున్న 48 గంటల్లో ఇసుక ఇంటి వద్దనే దించడం జరుగుతుందన్నారు. ఇసుక కొరకు ప్రజల వెతలు తీరడంతో పాటు తక్కువ ధరకు ఇసుక దొరుకుతుందని తెలిపారు. జిల్లాలో రోజుకు 180 ట్రిప్పుల వరకు ఇసుక మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల రోజుల్లో 1555 ట్రిప్పులు సరఫరా చేయడం జరిగిందన్నారు. కోస్గిలో సైతం ఒక ఇసుక రీచ్ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని నారాయణపేట,ఉట్కూర్ మండలం సమస్తపూర్ నుంచి రీచ్ నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఎడిని ఆదేశించారు. ఇసుక అవసరమైన వారు మన ఇసుక వాహనం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, నేరుగా చెక్కులు గాని డిడిలు తెస్తే ఆమోదించవద్దని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో ఎడి మైన్స్ డా.జి.వి.ఎల్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సునిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రగతి దేశాన్ని ఆకర్షిస్తుంది

తెలంగాణలో ప్రణాళికబద్ధంగా పక్కా భవనాల ఏర్పాటు..
అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు..
మన ఊరు మన బడి పథకంతో మారనున్న గ్రామీణ పాఠశాలల రూపురేఖలు..
క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ..
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**పెబ్బేరు,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగే అభివృద్ధి ప్రగతి దేశాన్ని ఆకర్షిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలో పలు గ్రామాల్లో అబివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు రూ.50లక్షల నిధులతో దుకాణాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రిలో క్షయ వ్యాధి గ్రస్తులకు తన సొంత ఖర్చులతో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రతి నెల రెండు కిలోల కందిపప్పు, మంచి నూనె, ఐదు కిలోల బియ్యం, 30గుడ్ల చొప్పున పంపిణీ కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతమున్న ఆధునిక ప్రపంచంలో ఎలాంటి వ్యాధులనైనా బాగు చేసుకునే పరిస్థితి ఉందని అన్నారు. వైద్యుల సూచనలు పాటించి మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గిపోతుందని అన్నారు. అయ్యవారిపల్లి గ్రామంలో పాఠశాలలో విద్యుత్, మరుగుదొడ్లు, వంటగదులు, పాఠశాల గదుల, డిజిటల్ పాఠశాల గదులు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటు చేశారు. పల్లె ప్రగతితో మారిన గ్రామాల రూపురేఖలు మారాయని మంత్రి అన్నారు. అన్ని వర్గాల వారు ఆత్మగౌరవంతో బతకాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని మంత్రి అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, పకడ్బందీగా అమలవుతున్న రాష్ట్రం తెలంగాణ అని రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, 24గంటల ఉచిత కరెంటు వంటి పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలోనూ అమలుకావడం లేదని అన్నారు. గత 8ఏళ్లలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల మూలంగా కరోనా విపత్తులోనూ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వెంటనే కోలుకుందని అన్నారు. సాగునీటితో వ్యవసాయరంగాన్ని, పారిశ్రామిక విధానంతో పరిశ్రమలను ఆకర్షించడమే దీనికి కారణం అని అన్నారు. తెలంగాణకు శ్రీరామ రక్ష కేసీఆర్ రేపు దేశానికి దారి చూపేది కేసీఆరే అని అన్నారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి వనపర్తి–పెబ్బేరు రోడ్డువిస్తరణ పనులకుపెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రి వద్దషాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, సూగూరులో క్రీడాప్రాం గణాలకు శంకుస్థాపన, కొత్తసూగూరులో అంగన్వాడీ భవనం ప్రారంభం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన, బూడిదపాడులో కామన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం, ఈర్లదిన్నెలో పాఠశాల అదనపు గదుల ప్రారంభం, గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన, కమ్యూనిటీ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, జిల్లా వైద్యా ధికారి సాయినాథ్‌రెడ్డి, వైద్యులు రాములు, వైద్య సిబ్బంది, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, వైస్ ఛైర్మెన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ ఛైర్మెన్ జి.బుచ్చారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి: జిల్లా ఎస్పీ అపూర్వరావు



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీకె.అపూర్వరావు పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు దర్యాప్తు వివరాలను వనపర్తి పట్టణఎస్ఐ యుగంధర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో రోజువారిగా నమోదు అవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్, లాకప్,మెన్ బ్యారేజ్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ కౌంటర్ ను సందర్శించి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం నమోదు చేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎఈస్ప మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావం కలిగి ఉండాలని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్దంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాద్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. వనపర్తి పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృసి చేయాలని తెలిపారు.ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ 100ద్వారా తెలుపవచ్చునని సూచించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జీ, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో, ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల వీపీఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, వనపర్తి పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి,రెండవ ఎస్ఐ శివకుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసిక వికాసాన్ని పెంచే సాధానాలు: డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గగ్గలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఎవరెస్ట్ మరియు స్వామి వివేకానంద అసోసియేషన్ నాగర్‌కర్నూల్‌జిల్లా అధ్యక్షులు రామకృష్ణ విద్యార్థులకు రూ.15వేలు విలువ చేసే క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు హాజరై విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసానికి తోడ్పడుతాయని, క్రీడల వల్ల ఐకమత్యం పెంపొందుతుందని, విద్యార్థుల్లో జట్టు భావన, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయన్నారు. ప్రతి పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ పీఈటీలు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. సామాగ్రి సమకూర్చిన సతీష్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బుచ్చన్న, కిరణ్, పాండులను రామకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయ బృందం పరమేశ్వర ప్రసాద్, పాపిశెట్టి అశోక్, సత్యనారాయణ, సంధ్యారాణి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టాలి

▸▸ జోడో యాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
▸▸ టీపీసీసీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

**పెద్దమందడి,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యకలాపాలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఎండ కట్టాలని మాజీమంత్రి చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల స్థాయి హాత్ సేహత్ జోడో అభియాన్ సన్నాహాక సమావేశాన్ని మోజర్ల గ్రామంలో నిర్వమించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను గ్రామాల ఇంటింటికి తిరిగి యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. రాహుల్ గాంధీ యాత్ర మాదిరిగానే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జనవరి 26న చేపట్ట పాదయాత్ర ప్రతిష్టాత్మకంగా ఉండాలని, పాదయాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు సైనికులుగా పని చేసి కేంద్ర రాష్ట్రలలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృసి చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, అవినీతి, అక్రమాలు, అధిక ధరలు, రైతు వ్యతిరేక చర్యలు అమలు కానీ హామీలపై ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు వివరించాలని అన్నారు. బారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ కిశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్న సందర్భంలోపాదయాత్రలో రాహుల్ గాంధీ ప్రజల, రైతుల, యువకుల సమస్యలు తెలుసుకున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతుల రుణమాఫి చేస్తామని, ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయనికి అనుబంధం చేసి, నకిలీ పురుగుల మందులు నకిలీ విత్తనాలను అరికట్టాడానికి కఠినమైన చర్యలు తీసుకొస్తామని, మెరుగైన పంటల భీమా తీసుకొచ్చి రైతు కూలీలను భూమి లేని రైతులకు రైతు బీమా ఇస్తామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మతపూరితమైన రాజకీయాలు చేస్తుందని మోదీ ప్రభుత్వాన్ని తొందరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రాహుల్ గాంధీ జోడో పాదయాత్ర ఎంతో గొప్పగా చేస్తున్నారని దేశం కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారని అన్నారు. అలాగే తెలంగానలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జనవరి 26వ తేదీ నుండి పెద్దఎత్తున పాదయాత్ర ప్రారంభం కానుందని కావున వనపర్తి నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అందరు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ మంత్రి కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొగిలి సత్యారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టుమన్యం, మత్స్యకార సెల్ అధ్యక్షుడు యాదయ్య, పెద్దమందడి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, జగత్పల్లి పెంటన్న, ఎన్ఎస్‌యుఐ వనపర్తి జిల్లా అధ్యక్షుడు రోహిత్, త్రినాథ్, భాస్కర్, పెద్దమందడి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు అనుబంధంగా అభివృద్ధి చెందుతున్న మహబూబ్‌నగర్

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



టౌన్ ప్లానింగ్ పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణ ప్రాతిపదిత నూతన మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై పురపాలకశాఖ, ముడా,హెచ్ఎండిఎ టౌన్‌ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులతో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణం శరవేగంగా హైదరాబాద్ మహానగరానికి అనుబంధంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రతాపాదిత మాస్టర్ ప్లాన్‌లో ప్రభుత్వ స్థలాలు, దేవాలయ భూములు, వక్ఫ్ స్థలాలు, చెరువు బఫర్‌జోన్, హిల్స్ ఏరియాల పరిరక్షణకు ఈ ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్‌లో ప్రాముఖ్యత ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మాస్టర్ ప్లాన్‌లో కేటాయించిన జోన్ల వారిగా భవిష్యత్తులో నిర్మాణాలు జరిగేలా మాస్టర్ ప్లాన్‌ని రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రోడ్లు,లింకురోడ్లు, రింగ్‌రోడ్డు ప్రజలకు ఉపయోగపడేలా మాస్టర్ ప్లాన్‌లో పొందుపరచాలని మంత్రి పలు సూచనలు చేవారు. హైదరాబాద్‌కు సమీపంగా నిర్మిస్తున్న ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్‌కు, మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి పెద్దపీట వేయాలని మంత్రి ఆదేశించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలో అదేస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని మంత్రి సూచించారు.ప్రతిపాదిత మాస్టర్‌ప్లాన్‌ను మంత్రిపరిశీలించారు.మాస్టర్ ప్లాన్‌ను సాంకేతికంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమా వేశంలో టౌన్ ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్ డి. రమేష్‌బాబు, డిప్యూటి డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ జగన్మోహన్,ముడా డిప్యూటి డైరెక్టర్‌ఎంఎ మాజిద్, హెచ్ఎం డిఎ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రవిందర్‌రెడ్డి,రమేష్‌బాబు, హెచ్ఎండిఎ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

## 15 మీ సేవ కేంద్రాలకు నోటీసులు జారీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 15 మీ సేవా కేంద్రాలు వివిధ సేవల కోసం ప్రజల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాల సేవలను తక్షణమే నిలిపివేస్తూ 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశామని అదనపు కలెక్టర్ మోతిలాల్ పేర్కొన్నారు. కల్వకుర్తి, వెల్దండ, కొల్లాపూర్, లింగాల, బిజనపల్లి, తాడూర్, తెల్కపల్లి, అచ్చంపేట, బల్మూర్, పెంట్లవెల్లి, నాగర్‌కర్నూల్ మండలాల్లో పేరు, లింగం, కేటగిరి, ఆధార్‌లో తప్పులను సరిదిద్దేందుకు ఒక్కో దరఖాస్తు దారుడి నుంచి రూ.400 నుంచి రూ.500లు వసూలు చేస్తున్నారని, ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రికార్డుల్లో యమాని, భూమి యొక్క లక్షణాలు, భూమి రకం, భూమి విస్తీర్ణం, సర్వే/డివిజన్ నెంబర్, డిజిటల్ సంతకం లేదా మొదలైన సేవలకు అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. నోటీసులు అందుకున్న మీ సేవ కేంద్రాల నిర్వాహకులు 7 రోజుల్లో వివరణ అందించాలని, అప్పటి వరకు మీ సేవ కేంద్రాల నిర్వహణను నిలిపివేయాలన్నారు.

## నిరుపేద కుటుంబాల్లో భరోసా నింపుతున్న డీఎన్ఆర్

**ఊర్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి భరోసానిస్తున్నారని డీఎన్ఆర్ యువసేన సభ్యులు పేర్కొన్నారు. మండలంలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా నిలుస్తూ తన వంతుసహాయ సహకారాలు అందిస్తున్నారని డీఎన్ ఆర్ యువసేన సభ్యులు కొనియాడారు. బుధవారం మాధారం గ్రామానికి చెందిన అంకూరి దేవ య్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాధారం గ్రామ సర్పంచ్‌ధ్యాప నికిల్‌రెడ్డి ప్రగాఢసంతాపం తెలియజేస్తూ తక్షణ సహా యంగా రూ.5వేలను సమకూర్చగా... మృతుని కుటుంబ సభ్యులను డీఎన్ఆర్ యువసేన సభ్యులు పరామర్శించి ఆర్థికసహాయం అందించారు. డీఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**కోయిల్‌కొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పోగుల శంకరయ్య గ్రామ పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ మంగళవారం పాముకాటుకు గురై మృతిచెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు సుతారి తిరుమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పారిశుద్ధ్య కార్మికుడు శంకరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. మృతుడి భార్యకు గ్రామ పంచాయతీలో ఉద్యోగం కల్పించి పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. తపాలా కార్యాలయంలో యాక్సిడెంట్ పాలసీ రూ. 399 భీమా పాలసీ చేయించాలని డిపిఓ స్పష్టమైన ఆదేశాలు జారీచేసినా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వలన పాలసీ చేయకపోవడంతో పది లక్షల ఇన్సూరెన్స్‌ను కోల్పోవడం జరిగిందన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిలా, మండల సిఐటియు నేతలు పాల్గొన్నారు.

## బోధన పరికరాలతో విద్యార్థుల్లో అభిరుచి మెరుగు

**గండీడ్,డిసెంబరు 28 ప్రభాతవార్త:** తరగతి గదుల్లో నూతన బోధన పరికరాలతో విద్యార్థుల అభ్యసన ఆసక్తి పెరుగుతుందని ఎంపిపి మాధవి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి,మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. బుధవారం గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై తయారు చేసిన వాటిని ప్రదర్శించి తయారీ విధానంపై వివరించారు. అనంతరం బోధనోపకరణాల ప్రజా ప్రతినిధులు పరిశీలన చేశారు. బోధనోపకరణాలు మేళాలను జిల్లాస్థాయి అధికారులు, ఎంఈఓ వెంకట్రాంరెడ్డి,సీఎంఓ బాలుయాదవ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు క్రిష్ణవేణి పవర్, శంకరయ్య, రాంరెడ్డి, సర్పంచ్ చంద్రకళ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గొర్రెల పరిశోధన కేంద్రాన్ని ఎక్కడికి తరలించం: జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త:** గొర్రెల పరిశోధన కేంద్రం తరలిస్తున్నట్లు బుధవారం వివిధ తెలుగు దినపత్రికలలో మహబూబ్‌నగర్ జిల్లా ఎడిషన్‌లలో ప్రచురితమైన వార్తలకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు స్పందించారు. బండమీదిపల్లిలో ఉన్న గొర్రెల పరిశోధన కేంద్రం స్థలాన్ని వివిధ సంస్థల ఏర్పాటు నిమిత్తం కేటాయిస్తూ పరిశోధన కేంద్రాన్ని అక్కడినుండి తరలిస్తున్నారని కురుమ, యాదవ, గొర్రెల పెంపకం దారుల జెఎసి పేర్కొంటూ వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు వివరణ ఇస్తూ బండమీదిపల్లిలో ప్రస్తుతం ఉన్న గొర్రెల పరిశోధన కేంద్రం అక్కడ ఉన్న భూమిలోనే ఏర్పాటు చేసేందుకు సరిపోతుందని, అందువల్ల ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సి అవసరం లేదని ఒక ప్రకటనలో తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పరిశోధన కేంద్రం అక్కడే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ సైతం కోర్టు భవనానికి స్థలం పరిశీలన సందర్భంగా స్పష్టంగా పేర్కొనడం జరిగిందని గుర్తు చేశారు. కోర్టు భవనానికి 10 ఎకరాల భూమి మాత్రమే తీసుకుంటుండగా అందుకు బదులుగా 20 ఎకరాల భూమి ఇస్తామని మంత్రి పేర్కొన్నారని ఈ విషయాన్ని అందరూ స్పష్టంగా గమనించాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం గొర్రెల పరిశోధన కేంద్రం, పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నచోటే పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ ఇంకా చాలా స్థలం ఉందని, పాలిటెక్నిక్ కళాశాలను కూడా అక్కడే కొనసాగిస్తామని, అందువల్ల గొర్రెల పెంపకందారులు కానీ కురుమ, యాదవ సంఘాలు కానీ, ఎవరు కూడా ఆందోళన చెందాల్సి అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## 35వ సారి రక్తదానం చేసిన సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌కు చెందిన సురేందర్ (హెడ్ కానిస్టేబుల్ పోలీస్) అనే పేషెంట్ అనారోగ్యంతో హైద్రాబాద్‌లో గల జుబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చేరగా వైద్య పరీక్షలు నిర్వహించిన అక్కడి వైద్యులు అతని లివర్ పాడైంది వెంటనే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. దీనికిగాను ఓ+పాజిటివ్ రక్తం అవసరం పడుతుందని వైద్యులు నిర్ధారించగా విషయం తెలుసుకున్న సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ వెంటనే స్పందించి మహబూబ్‌నగర్ నుండి హైద్రాబాద్‌కు వచ్చి స్వచ్ఛందంగా ఓ+పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. దీంతో కలిపి ఇప్పటికి (35) సార్లు రక్తదానం చేయడం జరిగిందని ఈసందర్భంగా తెలియజేశారు.

## నేడు మండల కేంద్రంలో టిఎల్ఎం మేళా

**గండీడ్,డిసెంబరు 28 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్‌లో గురువారం ఉదయం 9 గం.లకు టీచర్స్ లర్నింగ్ మెటీరియల్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. టిఎల్ఎం మేళాలో ఆయా పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే బోధన విధానం బోధనకు సరిపడా సామాగ్రి బోధనా పరికరాలను తయారు చేసుకునే విధానం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, రాజకీయ నాయకులు పాల్గొనాలని తెలిపారు.

## బూత్‌కమిటీల నియామకం

**మల్దకల్,డిసెంబరు 28 ప్రభాతవార్త:** మండలంలో డికె అరుణ సూచన మేరకు అల్వాల రాజశేఖర్‌రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఉలిగేపల్లి, నెతువానిపల్లి, అడవిరావుల చెరువు, సద్దలోనిపల్లి గ్రామంలో బూత్ కమిటీలు, ప్రముఖులను నియమించారు.ఈ కమిటి పత్రాలను కార్యక్రమకానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన అసెంబ్లీ కన్వీనర్ తపాల రామాంజనేయులుకు అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ తిమ్మప్ప, గోపాల్, లవన్న, దరిసెల్లి, నరసింహనాయక్, జయరాముడు, నరసింహులు పాల్గొన్నారు.

## డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న గద్వాల వాసి

**గద్వాల టౌన్,డిసెంబరు 28 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఉన్న డిజిపి కార్యాలయంలో మంచి విధులు నిర్వహించి మంచి ప్రతిభ కనబర్చిన గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన హోంగార్డు ఎండి పాషా (హెచ్‌జి 7158) డిజిపి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. డిజిపి పోలీసు కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో డిజిపి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజయవంతంగా ఉద్యోగమేళా

**వనపర్తి ప్రతినిధి,డిసెంబరు 28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సంయుక్తంగా నిర్వహించిన ఉద్యోగ మేళాలో మ్యాజిక్ బస్సు ఆఫ్ ఇండియా ఫౌండేషన్, జిల్లా ఉద్యోగ ఉపాధి కల్పనాధికారి, డిగ్రీ కళాశాల టిఎస్ కెసి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు 200ల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. శ్రీనివాస్ తెలిపారు. వీరిలో 20 మంది విద్యార్థులు గూగుల్, విప్రో కంపెనీలో ఉద్యోగ అవకాశాన్ని పొందగా, వీరికి నెలకు 16 వేల రూపాయలు ఉంటుందని, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డులో 8 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాన్ని పొందినట్లు జిల్లా ఉద్యోగ, ఉపాధి కల్పనాధికారి ప్రియాంక తెలియజేశారు. కార్యక్రమంలో టిఎస్‌కెసి మెంటర్ నాగేంద్రచారి, మొహ్మద్ షరీఫ్, వెంకటస్వామి, ఈశ్వర్, నిరుద్యోగ విద్యార్థులు పాల్గొన్నారు.

## 40వ పెన్షనర్ల దినోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



**గద్వాల టౌన్,డిసెంబరు 28 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీలో తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల భవనంలో 40వ పెన్షనర్ల దినోత్సవం వేడుకలకు ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యవర్గం శాలువా కప్పి పుష్పగుచ్ఛం, మెమెంటో అందజేసి సన్మానించారు. విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్ పింఛన్లు, పిఆర్‌సి 30 శాతం, 70 సంవత్సరాలు ఉన్నవారికి 15 శాతం కల్పించడం జరిగిందన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం ఏర్పాటు చేయడానికి నిదులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగ సంఘాలు మీ కుటుంబ సభ్యుడిని మాతండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగస్తులు అని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగ ఉండడం జరుగుతుందన్నారు. అన్ని సదుపా యాలను వారికి సంబంధించిన పిఆర్‌సిలు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా కల్పించడం జరుగుతుందని కోరారు. ఉద్యోగుల వైద్య చికిత్సకు సంబంధించి కర్నూలులో ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలని విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చాను సీఎం కూడా సానుకూలంగా స్పందించి జిఓ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల జిఓ విడుదల త్వరలోనే మీకు ఈ విషయంలో శుభవార్త వినిపించేందుకు మరోసారి ముఖ్యమంత్రి వైద్యారోగ్య శాఖ మంత్రికి విన్నవిస్తానన్నారు. త్వరలోనే రెండు,మూడు నెలల్లో పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, కౌన్సిలర్ నరహరిగౌడ్, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యతను పెంచేందుకు సమాచార హక్కు చట్టం అవసరం

● రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ డా. గుగులోత్ శంకర్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 28 ప్రభాతవార్త:** పాలనలో పారదర్శకత, అధికార యంత్రాగంలో బాధ్యతను పెంపొందింపజేందుకు సమాచారహక్కు చట్టం అవసరమని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ డా. గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. సమాచార హక్కు చట్టంపై పాలమూరు విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన వర్క్‌షాపుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పౌరులందరు సమానంగా బ్రతికే హక్కును రాజ్యాంగ కల్పించిందని, అందరు సమానంగా ఉండాలన్న ఉద్దేశంతో సమాచార హక్కు చట్టంలో సెక్షన్ 7 (3) ప్రకారం ప్రతి పౌరుడుసమాచార హక్కు చట్టం కింద సమాచారం పొందే హక్కును కల్పించినట్లు ఆయనతెలిపారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజా శ్రేయస్సు, సంక్షేమం కోసం ఈ చట్టాన్ని ఉపయోగించుకోవచ్చని, ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనం పొందుతున్న అన్ని రకాల సంస్థలు సమాచారాన్ని ఇచ్చే బాధ్యత ఉంటుందని, అదేవిధంగా సమాచారాన్ని తెలుసుకోవాల్సిన విధి ప్రతి పౌరునిపై ఉందని అన్నారు. సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు ఒక బ్రహ్మాస్త్రం లాంటిదని, కోరిన సమాచారాన్ని ఆయా కార్యాలయాలలోని పౌరసమాచార అధికారులు 30 రోజుల్లో ఇవ్వాల్సి ఉంటుందని, లేనట్లయితే అప్పీల్‌కి వెళ్లే అధికారి పౌరులకు ఉందనితెలిపారు.రాష్ట్రంలోఇప్పటివరకు సమాచారహక్కు కమిషన్‌కు 39 వేల అప్పీల్స్ రాగా,33 వేల అప్పీళ్లను పరి ష్కరించినట్లు ఆయన వెల్లడించారు. కరోనా సమయంలో సైతం టెలిఫోన్ ద్వారా




మాట్లాడుతున్న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ డా. గుగులోత్ శంకర్ నాయక్

సమాచార హక్కుచట్టం కింద వచ్చిన అప్పీళ్లను పరిష్కరించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన వెల్లడిం చారు. సమాచారం కోసం పౌరులు పౌరసమాచార అధికారుల దగ్గరికి వెళ్లినప్పుడు సరైన న్యాయం జరగనప్పుడు రెండవఅప్పీల్ కింద తమ కమిషన్‌ను సంప్రదిస్తే అలాంటి అప్పీళ్లపై కేవలం 3నుండి 6నెలల్లో సమాచారాన్ని ఇప్పిస్తున్నామని కొన్ని కేసులలో పౌర సమాచార అధికారులపై జరిమానా విధించడం, నష్టపోయిన వారికి నష్టపరిహారాన్ని ఇప్పించడం వంటివి కూడా చేసినట్లు ఆయన వెల్లడించారు. పౌరులు ఈ చట్టం ప్రకారం సమాచారం పొందే హక్కుతో పాటు, సెక్షన్ 2 (జె) కింద నేరుగా రికార్డులను పరిశీలించుకునే అధికారం కూడా ఈ చట్టం కల్పించిందని, వ్యక్తిగత విషయాలు తప్ప చట్టం పరిధిలో ఉన్న అన్ని విషయాలను పౌరులకు వెల్లడి చేయవచ్చని, అయితే పౌరులు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయవద్దని ఆయన కోరారు. ముఖ్యంగాఅధికార యంత్రాంగంలో బాధ్యతను, పారదర్శకతను పెంపొందించేఉద్దేశంతో సమాచారహక్కు చట్టం దేశంలో తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు ఎక్కువ మంది గ్రామీణ నేపథ్యంలో నుంచి వచ్చిన వారే ఉంటారని, జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని అది సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివిన వారు సమాజంలో ఉన్నతస్థానిల్లో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థి జీవితం మనిషి జీవితంలో క్రియాశీలకమని ఆయన తెలిపారు. ముఖ్యంగా డా.ఎపిజె అబ్దుల్ కలాం, డా. బిఆర్ అంబేద్కర్, అలెగ్జాండర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. యువశక్తి వృధా కాకుండా, కష్టపడి పనిచేసి సమాజానికి ఉపయోగపడాలని, చెడు వ్యసనాల జోలికి వెళ్లవద్దనిఆయన పిలుపునిచ్చారు.పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులకు సమాచారహక్కు చట్టంపైఅవగాహన కల్పించే నిమిత్తం ఒకరోజు వర్క్‌షాపు ఏర్పాటు చేయడంజరిగిందని,ఇది వారికి విద్యతో పాటు, ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టం ఎంతో విలువైనదని అన్నారు. విద్యార్థుల్లో శిక్షణ నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ చట్టం ఉపయోగపడుతుందని, అయితే ఈచట్టందుర్వినియోగంకాకుండా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె.గిరిజా మంగతాయారు,ఐక్యూఏసీ డైరెక్టర్ ఓఎస్ డిమధు సూదన్‌రెడ్డి, ఆచార్యపిండి పవన్‌కుమార్,డిపిఆర్‌ఓ యు.వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ కిశోర్, పిఆర్‌ఓ అర్జున్‌కుమార్,యూనివర్సిటీ అధ్యాపకులు, ఎంవిఎస్ కళాశాల ప్రిన్సిపల్‌విజయ్‌కుమార్,విద్యార్థులుఈవర్క్‌షాపుకు హాజరయ్యారు.

## హరితహారంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద నర్సరీల పెంపకంలో భాగంగా జనవరి 5 నాటికి అన్ని నర్సరీలలో పూర్తిస్థాయిలో మొక్కలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. బుధవారం ఆయన నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించారు. వచ్చే సంవత్సరం జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో కోటి మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన వెల్లడించారు. ఇందుకుగాను నర్సరీలలో ప్రస్తుతం 50 లక్షల మొక్కలు సిద్దంగా ఉండగా, మరో కోటి మొక్కలను పెంచాలని ఇదివరకే ఆదేశించడం జరిగిందని, ఇదివరకటి ఆదేశాల మేరకు జనవరి 5 నాటికి అన్ని నర్సరీలలో పూర్తి స్థాయిలో మొక్కలు బ్రతికి ఉండాలని చెప్పారు. మొక్కలు చనిపోయిన చోట కొత్త మొక్కలు నాటాలని, ప్రతి నర్సరీలో 90 నుండి 100 శాతం మొక్కలు బతికి ఉండాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో 8 విడతలలో 7 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని ఈ సంవత్సరం 65 లక్షల మొక్కలు టార్గెట్‌కుగాను కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంగా తీసుకోవాలని ఆయన సూచించారు. హరితహారం కింద మొక్కలు నాటేందుకు శాఖల వారిగా స్థలాలను గుర్తించాలని, మొక్కలు నాటడంతో లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. డిపార్టుమెంట్ వారిగా మొక్కలు గుర్తించాలని అన్నారు. పొలంగట్లు, చెరువు గట్లపై టేకు వంటి మొక్కలు నాటాలన్నారు. రైతుల భూములలో రైతులు వారి అడిగిన మొక్కలు ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా రిజర్వాయర్లు, చెరువుల వద్ద ప్లాంటేషన్ చేయాలని, స్థలాన్ని బట్టి మంచి మొక్కలను ఎంపిక చేయాలని అన్నారు. గత సంవత్సరం ఇచ్చిన లక్ష్యాలను ఈసారి కూడా కొనసాగించాలని, కొన్ని శాఖలకు గత సంవత్సరం టార్గెట్‌కు అదనంగా ఇచ్చిన వాటిని పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా మూడు మున్సిపాలిటీలలో మొక్కలను పెద్ద ఎత్తున నాటాలని,నర్సరీలలో అవసరమైన మేరకు మొక్కలను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం జియోట్యాగింగ్ చేసి నాటిన చెట్లకు నీరు పట్టాలని, ప్రతివారం రిపోర్టులను పంపించాలని,400ల మొక్కలకు ఒక వాచర్‌ను నియమించాలని, జంతువులు తిన్న మొక్కల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని,గతంలో నాటిన మొక్కలు ఎన్ని మొక్కలు బతికున్నాయో వాటి వివరాలను ఎప్పటికప్పుడు రిపోర్టులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అవెన్యూ, ఇన్స్టిట్యూషన్ ప్లాంటేషన్‌పై దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, డిఆర్‌డిఎ యాదయ్య, డిఎఫ్ఓ సత్యనారాయణ, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 28 ప్రభాతవార్త:** సదరం ధృవీకరణ పత్రాలు దివ్యాంగులకు ఏరోజుకా రోజు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధ వారం మధ్యాహ్నం కలెక్టర్ తన చాంబర్‌లో సదరం క్యాంపు నిర్వహణపై వైద్యఆరోగ్య పిడి, డిఆర్‌డిఎతో సమీక్ష నిర్వహించారు. నెలలో ఎన్ని సదరం క్యాంపులు నిర్వహిస్తున్నారు, ఏఏ రోజుల్లో నిర్వహిస్తున్నారు రోజుకు ఎన్ని స్లాట్లు బుక్ అవుతున్నాయి, ధృవీకరణ పత్రాలు ఎప్పుడు ఇస్తున్నారు అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి బుధవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే ఆర్థో సదరం క్యాంపుకు వచ్చే వారికి అదేరోజు సాయంత్రం వరకు సదరం సర్టిఫికెట్లు అందజేయాలని ఆదేశించారు. ప్రతి మంగ ళవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కంటి,ఈఎన్‌టి, మానసిక సంబంధిత దివ్యాంగులకు శనివారం రోజు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దివ్యాంగుడు కాకపోయినా సదరం సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఎలాంటి అనైతికతకు తావు ఇవ్వవద్దని ఆదేశించారు. సదరం నిర్వహించే రోజు ఆ రోజు ఎన్ని స్లాట్లు బుక్ అయ్యాయి, ఎంతమంది అర్హత సాధించారు, సర్టిఫికెట్లు ఎంత మందికి ఇచ్చారు. ఏ రోజుకు ఆ రోజు వాట్సాప్ ద్వారా తనకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో అదనపుకలెక్టర్ మయాంక్ మిత్తల్, పిడి డిఆర్‌డిఎ గోపాల్ నాయక్, ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా. రంజిత్, ఆర్థో వైద్యుడు రంజిత్, డిపిఎం ఆనందం, సదరం సిబ్బంది ప్రవీణ్ పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు



**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్‌హాల్ హత్ సే హత్ జోడో అభియాన్ మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసమే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు జరిగిందని అన్నారు. 138వ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని నేడు దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జరుపు కుంటున్నారని గర్వంగా తెలి పారు. బ్రిటీష్ వారితో పోరాటానికే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు తథ్యమైందని అన్నా రు. ప్రస్తుత తరుణంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ పార్టీ అయిన సీఎం కావాలని కోరుకోవడం లేదని ఒక్క కాంగ్రెస్ పార్టీ లోనే నిజాయితీ గల కాంగ్రెస్ నాయకులు ఉన్నారని దేశానికి స్వాతంత్ర్య తెచ్చింది కాంగ్రెసే అని తెలంగాణ ఇచ్చింది కాంగ్రెసే నని సగర్వంగా తెలిపారు. బంగారు బాతు లాంటి హైదరాబాద్ లాంటి పట్టణం తెలం గాణలో ఉన్న సీఎం కేసీఆర్ రూ.3లక్షల కోట్లు అప్పు తేవడం దారుణమని విమర్శించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రన్ని లోటు బడ్జెట్ రాష్ట్రంగా మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు,. గతంలో మద్యం షాపుల నుండి రూ.10వేల కోట్ల ఆదాయం వచ్చేదని దానిని రూ.36వేల కోట్లకు ఆదాయాన్ని పెంచిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు, తెలంగాణ ప్రజలను తాగుడు బానిసలుగా మార్చి ప్రజలను చెడగొ దుతున్నారని అన్నారు. రైతు బంధు వేసి నూతన సంవత్సర కానుకగా వైన్ షాపుల ద్వారా రైతుల జేబులు ఖాళీ చేస్తున్నారని ఎద్దేవ చేశారు. విచ్చల విడుగ రాష్ట్రంలో మద్యం ఏరు8లై పారి హత్య లు, ఆకతాయిల అలవాట్లు పెరగడానికి ముఖ్య కారణం బెల్టు షాపులేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన అనంతరం రూ.1లక్ష రుణమాఫీ, విత్తనాల సబ్సిడీ, వ్యవసాయ పరికాలపై సబ్సిడీ ని ఎత్తివేశారని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులు అవినీతి పరులను, దారి దోపిడి దొంగలను, ఇసుక దొంగలను తయారు చేస్తుందని అన్నారు. చదువురాని వ్యక్తికి యూనివర్సిటీ అప్పజెప్పిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యేలను అమ్ముడు పోవడానికి ప్రజలు ఎన్నుకున్నారా అని ప్రశ్నించారు. రాహుల గాంది 3600 కీమీ, 180 రోజుల పాటు భారత్ జోడో యాత్రను పూర్తి చేసి జనవరి 26న కాశ్మీర్‌లో జెండావిఎష్కరణ చేసి పాదయాత్రకు ముగింపు పలుకుతారని అన్నారు. అదే రోజు తెలంగాణలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రారంభం అవుతుందని గుర్తు చేవారు. పాదయాత్రకు సంఘీ భాగంగా ప్రతి జిల్లా, మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బీజేపీ పార్టీ సోషల్ మీడియాను వాడుకోని ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తుందని అన్నారు. బీజేపీ అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బంగారు తెలంగాణను భవితవ్యం లేకుండా చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు పొందిన వారికి త్వరలోనే గుర్తింపు కార్డులు అందజేస్తామని అన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతు ఘణపురం మండల సమస్యలు పట్టించుకునే కాంగ్రెస్ నాయకుడిని ఎంపిక చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అసమతి నేతల మాటలు పట్టించుకోకుండా మాజీ మంత్రి చిన్నారెడ్డి వెంబడి ఉంటామని మండల కాంగ్రెస్ నాయకులు ప్రతిజ్ఞ చేవారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు కోట్ల రవీ, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు గంజాయి రమేష్, ఎంపీటీసీ విజయలక్ష్మీ మల్లేష్, మాజీ జడ్పీటీసీ విజయ్‌కుమార్, దేవన్న, కృష్ణయ్య యాదవ్, బాలరాజు, దేవూజ, లింగస్వామి, అనిల్ కుమార్ యాదవ్, ప్రతాప్, కొండారెడ్డి, డా.నరేందర్ గౌడ్, గోవిందు, ప్రభాకర్ రెడ్డి, బెస్త నరేందర్, మన్యం రెడ్డి, చెన్నయ్య, భాస్కర్, బాల్ రెడ్డి, జాఫర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంని విజయవంతం చేయండి

**రాజాపూర్,డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీన జడ్చర్ల పట్టణంలోని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గ సమన్వయకర్త జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా కార్యక్రమాన్ని నియోజకవర్గ ముఖ్య కూడలిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పార్టీకతీతంగా ప్రజలు హాజరై మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలని కోరారు. ఈ మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంలో బిత్తిరి సత్తితో పాటు పలు టివిషోల కమెడియన్స్, మిమిక్రి ఆర్టిస్టులు, డాన్సర్స్ విచ్చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్, ఊరుకొండపేట, నవాబ్‌పేట, జడ్చర్ల పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగాఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో అనిరుధ్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**గండీడ్,డిసెంబరు 28 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గండీడ్ గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు సమన్వయంతో కృషి చేసి బిఆర్ఎస్ పార్టీని బలోపేతంచేయాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, ఎంపిపిమాధవి,జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి,వైస్ ఎంపిపి ఈశ్వరయ్య, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్, ఎంపిటిసి ఫోరం సంఘం అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు గోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటిసిలక్ష్మి రమేష్‌రెడ్డి,ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయి టీఎల్ఎం మేళాను విజయవంతం చేద్దాం..

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీన మండల స్థాయి టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళాను మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం9 గంటలకు ప్రారంభించనున్నట్లు ఎంఈఓ ఉషారాణి తెలిపారు. మండల పరిధిలోని అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొనడం జరుగుతుందని వివరించారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రదర్శనంగా ఎంపికైనా ప్రదర్శనను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని అన్నారు. ఈ మేలాలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు ఎస్ఎంసీ చైర్మెన్లు,విద్యార్థుల తల్లిదండ్రులుఅందరుపాల్గొనివిజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెబ్బేరు,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత కాంగ్రెస్ పార్టీకి భారతదేశ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యత ఉందని దేశ అభ్యున్నతకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో కృషి చేశారని అన్నారు. బడుగు బలహీనా వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటుందని తెలిపారు. అటు దేశంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులైన ఎండి బసీర్, పెంటన్న, చిట్టిబాబు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి హరిశంకర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గంధం రాజశేఖర్, మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, టౌన్ ఎంపీటీసీ సభ్యులు మన్యం, యుగంధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, గంధం సునీల్, భాను, వినయ్, వెంకటరత్నం నాయుడు, ఆశన్న నాయుడు, మాజీ డైరెక్టర్ రాములు, ఆనంద్ సాగర్, నరసింహ గౌడ్, నరేందర్, శ్రీను, విజయవర్ధన్ గౌడ్, పరుశురాముడు, గంధం అంజి, పి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపురం,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కులాలుగా, మతాలుగా, ప్రాంతాలుగా, స్వాతంత్ర్య రాజ్యాలుగా విభజించబడి బానిసత్వంలో మగ్గుతున్న భారతదేశ ప్రజలను ఏకం చేసి బారతదేశానికి స్వాంత్ర్యం తెచ్చిన పార్టీ, స్వాతంత్ర్య వచ్చిన రోజుల్లో 30%ప్రజలు కనీస ఆహారం లేక చనిపోయే రోజుల నుండి ప్రపంచానికి అన్నం పెట్టే అగ్రగామి దేశంగా మలిచిన పార్టీ ఎడ్ల బండి నుండి ఎయిర్ బస్ దాకా, పూరి గుడిసె నుండి ఇందిరమ్మ ఇల్లు, నాటు వైద్యం నుండి ఆరోగ్యశ్రీ వరకు చెరువుల నుండి ప్రాజెక్టుల వరకు, రవాణా వ్యవస్థ ప్రతి గ్రామానికి రోడ్డు, కరెంట్ ప్రతి ఒక్కరికి విద్యా, ఉపాధి కోసం పరిశ్రమలు, ఉద్యోగాలను సృష్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు లౌకిక, ప్రజాస్వామ్య, న్యాయమైన, సమగ్రమైన భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ దేశ అభివృద్ధికి అహర్నిశలు కృసి చేస్తూ దేశ రక్షణలో తనవంతు బాద్యతను నిర్వహిస్తూ 138 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజాబివృద్ధిని, శాంతిని ప్రోత్సహిస్తూ మన్ననలు పొందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులురాములు యాదవ్,మండలరైతు కమిటీ అధ్యక్షులు పసుల రాములు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు బలరాం నాయక్, మండల కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి వేముల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్.పురుషోత్తం యాదవ్, నాయకులు మద్దిలెట్టి, గోవిందు, రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల టౌన్,డిసెంబరు 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరుబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియ్ నాయకులు నల్లరెడ్డి, గద్వాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌస్, షేక్ జమాల్, రాజేంద్ర, వెంకటేష్, రఘునాయుడు, శ్రీకాంత్‌గౌడ్, షఠ, శివరాజ్, మజీద్, ఆజం, రంజిత్‌కుమార్, కిఫాయత్, విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేస్తే సహించం

**గద్వాల టౌన్,డిసెంబరు 28 ప్రభాతవార్త :** గత మూడు రోజుల నుండి గద్వాల, గోనుపాడ్ గ్రామంలో జరుగుతున్న డబుల్ బెడ్‌రూం అక్రమాల గురించి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని కొంత మంది మంగళవారం రాత్రి కాంగ్రెస్ కార్యకర్త ఇంటిని ముట్టడించడం జరిగింది. ఇది తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి గోనుపాడు గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ కార్యకర్త ఖాజాను పరామర్శించారు. మరోసారి అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బెదిరింపులుగాని, దాడులు గాని జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇటువంటి దాడులు చేయాలన్న ఆలోచన వస్తే టిఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగకుండా చేస్తామన్నారు. పరామర్శించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు వీరుబాబు, నల్లరెడ్డి, గౌస్,ఇసాక్, జామల్, శ్రీకాంత్‌గౌడ్, రఘునాయుడు, వెంకటేష్, శివరాజు, మాజిద్, బంగ్లాశషా, కిఫాలు ఉన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఆమనగల్లు మండలం సీతారాంనగర్ తాండ గ్రామ సర్పంచ్ బి.లక్ష్మణ్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం ఆసుపత్రికి చేరుకొని బి.లక్ష్మణ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు.వైద్యులతో మాట్లాడిమెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు



నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేస్తున్న నాగం శశిధర్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించారు. అనంతరం నాగం శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు 138వ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలపడే విధంగా అందరం కలిసి పని చేయాలని, 26 జనవరి 2023 నుంచి చేపట్టే హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఊరు, ప్రతి గడపకి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతులను చేసి రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటి అధ్యక్షులు పాండు, మండల అధ్యక్షులు కోటయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ రోహిణిరెడ్డి, జెడ్పీటీసీ సుమిత్రదేవీ, నాయకులు లక్ష్మయ్య, నారాయణ, అర్జునయ్య, బాలగౌడ్, నిజామొద్దిన్, సురేంద్ర, సుల్తాన్, శ్రీను, హబీబ్, రాము, శ్రీనివాసులు, సలీం, శ్రీనివాస్‌రావు, వెంకటేష్, సత్యం, రమేష్, నిజాం, వెంకటేష్, భీముడు, భీమయ్య, అహ్మెద్ పాష తదితరులు ఉన్నారు.

ఘనంగా కాంగ్రెస్‌పార్టీ అవిర్భావ దినోత్సవం

**కల్వకుర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** దేశంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం నుంచి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ దేశ ప్రజలకు సురక్షితమైన పాలనను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటిలో ఇందిరగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణను డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గావించారు. అదే విధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన ప్రతి ఒక్కరిని గుర్తు చేశారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అవినీతి రహిత పాలనను దేశానికి అందించారన్నారు. భారత ప్రధాని మోడీ పాలన దేశ ప్రజలకు విరుద్ధంగా ఉందని, పెద్ద నోట్ల రద్దుతో సామాన్య ప్రజలు అతాలకుతాలమయ్యారని, అటు మోడీ, ఇటు కేసీఆర్ ఇద్దరు పాలనలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ అన్ని రంగాల్లో విఫలమయ్యారని, రాష్ట్రంలో ఏ రైతుకు రుణమాఫి జరగలేదని, డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న పేద ప్రజలు కళ్లలో ఒత్తులు వేసుకోవాల్సి వస్తుందే తప్ప మరొక్కటి లేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనాడు స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణను ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనన్నారు. రాష్ట్రంలో 25 వేల కోట్ల అప్పుకు వడ్డీ కడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు. అప్పులతో రాష్ట్రాన్ని నెట్టుకొస్తున్నారు తప్పా మరోకటి లేదన్నారు. దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ వైపు ఉందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్, జంగయ్య, మల్లెపల్లి జగన్, అనిల్‌గౌడ్, చంద్రకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ రమేష్

**కల్వకుర్తి, డిసెంబర్28, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలో పలు చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 5గంటల సమయంలో కల్వకుర్తి పట్టణంలోని నాగర్‌కర్నూల్ చౌరస్తాలో ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు నిందితులు తచ్చాడుతూ కనిపించడంతో అనుమానం వచ్చి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా...21-11-2022 నాడు కల్వకుర్తి మండలం సుద్ధకల్ గ్రామంలో గొర్రెల దొంగతనానికి పాల్పడినట్లు దొడ్డి హన్మంతు, కొలంట్ల రంగడు అనే నిందితులు ఒప్పుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అదే విధంగా 7గురు ముఠా సభ్యులు కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో పలు గ్రామాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.1,10 లక్షల నగదుతో పాటు బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన కల్వకుర్తి ఎస్ఐరమేష్, సిబ్బందిచందునాయక్, నజీర్, చిరంజీవిలను డీఎస్పీ గిరిబాబు, కల్వకుర్తి సీఐసైదులుఅభినందించివారికి రివార్డులను ప్రకటించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన మంత్రి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కు రూ. 1 లక్ష 50వేల చెక్కును రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. బుధవారం మహబూబ్‌నగర్‌కు చెందిన అబ్దుల్ ఖయ్యుం తండ్రి మొహ్మద్ ఇసాక్‌కు సీఎంఆర్‌ఎఫ్‌చెక్కు రూ.1లక్ష50 వేలచెక్కును మంత్రి అందజేశారు.

## ఐసీటీసీ కేంద్రం సందర్శన



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్28, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానను పీయూ ఎంఎస్ డబ్ల్యూ మొదటి సంవత్సరం విద్యార్థులు సందర్శించారు. దవాఖానలోని ఐసీటీసీ కేంద్రాన్ని విద్యార్థి బృందం వైద్యులు మహేందర్‌రెడ్డి, ఇస్మాయిల్ విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంజలి, మంజుల, సిస్మిత, వైష్ణవి, శ్రీజ, యామిని, శిరీశ, నరేష్, అంజప్ప, దేవానంద్, బాలశి సాయి, హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఒకేరోజు ఏడు కాన్పులు చేసిన స్టాఫ్ నర్సు



**అయిజ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలలో ఏడు కాన్పులు నిర్వహించి, అందులో ఒకరు ఇద్దరు కవలలకు జన్మనిచ్చారు. ఈ విధంగా ఏడు కాన్పులు నిర్వహించి 8 మంది శిశువులకు పురుడు పోసిన స్టాఫ్‌నర్సు చంద్రకళ రికార్డు సృష్టించింది. అయి నా 7 మంది స్త్రీలు, ఎనిమిది మంది పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారు. ఈ ఏడుకాన్పులు చేసిన చంద్రకళను బుధవారంవైద్యాధికారులు డా. స్వరూప, డా. నాగార్జున, డా. సుధారాణి, డా. అక్షయ, హెచ్ఈఓ ఓబులేశ్వరయ్య, పిహెచ్ఎన్ భారతి, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, మిగిలిన స్టాఫ్ నర్సులు విజయకుమారి, శశికళ, జ్యోతిలు అభినందించారు. శిశువులందరికి బిసిజి టీకా బర్త్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. కాన్పుల కొరకు వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు కూడా ఆమెను అభినందించారు.

## గ్రామల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం: మంత్రి

**శ్రీరంగాపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానంపేట, వెంకటాపురం, కంబలాపురం గ్రామాలలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం పలు కమ్యూనిటీ హాళ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. జానంపేట గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన, వెంకటాపురం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన, కంబలాపురం గ్రామంలో గ్రామజ్యోతి కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం నూతన గ్రామ గ్రామపంచాయితీ శంకుస్థాపన చేయడం జరిగింది. తదనంతరం కంబళాపురంలో కాంగ్రెస్ నేత గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఇన్చార్జ్ అంగోత్‌రాజ్ కుమార్ తో పాటు ఆయన ఆధ్వర్యంలో 30మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయిత్రి, మండల అధ్యక్షులు ఆర్. వెంకటస్వామి, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గౌడ నాయక్, ఉమ్మడి మార్కెట్ యార్డ్ చైర్మెన్ గౌని బుచ్చారెడ్డి, పెబ్బేరు సింగిల్‌విండో చైర్మెన్ కోదండరామిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డు కమిటీ చైర్మన్‌గా వెంకటేశ్

- వైస్‌చైర్మన్‌గా దశరథరెడ్డి - ప్రకటించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డు



ఉమ్మిగారి వెంకటేశ్, మార్కెట్‌యార్డు చైర్మన్



దశరథరెడ్డి, మార్కెట్‌యారు వైస్‌చైర్మెన్ల

**దేవరకద్ర, డిసెంబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డు కమిటి నూతన చైర్మెన్, వైస్‌చైర్మెన్ల పేర్లను ఎమ్మెల్యే ఆల వెంకటశ్వర్‌రెడ్డి ప్రకటించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి చైర్మెన్‌గా దేవరకద్రకు చెందిన ఉమ్మిగారి వెంకటేశ్ పేరును ఎమ్మెల్యే ఖరారు చేశారు. అలాగే వైస్ చైర్మెన్‌గా చిన్నచింతకుంట మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన దశ రథరెడ్డి పేరును ఖరారు చేశారు. దీంతో దేవరకద్ర నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు నామినేటెడ్ పదవులు కల్పిస్తున్నట్లు, బీఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసిన వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మరోసారి రుజువైంది. మార్కెట్ యార్డు చైర్మెన్ పదవికాలం గత ఆగస్టు నాటికి పూర్తయింది. దీంతో నూతన కమిటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డును మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తూ పదవి కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయమార్కెట్ యార్డు కమిటి నూతన చైర్మెన్, వైస్‌చైర్మెన్లకు ఎమ్మెల్యే ఆల సూచించారు. **-రైతులకు ఉండగా ఉంటాను:యార్డు కమిటి చైర్మెన్ వెంకటేశ్...** రైతులకు అండగా ఉంటాను. తనపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవికి న్యాయం చేస్తాను. మార్కెట్‌యార్డు అభివృద్ధికి పాటుపడుతాను. నాకు మార్కెట్ కమిటి చైర్మెన్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**దేవరకద్ర, డిసెంబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్రలోని పాతబస్టాండు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటంప్రదీప్ కుమార్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కుర్వ రాందాసు, టీపీసీసీ ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు, నాయకులు వీరారెడ్డి, రాము, రామస్వామి, శ్రీను, వేణుగోపాల్‌రెడ్డి, రఘు, సత్తి, వీరేష్‌లతో పాటు ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**కౌకుంట్లలో..** దేవరకద్ర మండలం కౌకుంట్లలో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కిషన్‌రావు, యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేబీఆర్‌గౌడ్, ఉపసర్పంచ్ ననసింహ్ములు, నాయకులు కొంకతి లక్ష్మన్న, కొండన్న, నరసింహ్ములు, డబ్బసూరిలతో పాటు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎఫ్ సభ్యులకు సిమ్ కార్డుల పంపిణీ



**కల్వకుర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** శ్రీనిధి లోన్స్ మంజూరు చేయుటకు మరియు అర్జెస్ట్‌మెంట్ చేయుటకు మహిళా సంఘాల ఎస్ఎల్ఎఫ్ సభ్యులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో ట్యాబ్ ఫోన్లకు సిమ్ కార్డులను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ మహిళా సంఘాలకు శ్రీనిధి లోన్స్ మంజూరు చేయుటకు మరియు అర్జెస్ట్‌మెంట్ చేయుటకు అప్‌డెట్ వర్షన్‌లో సిమ్‌లు అందించామన్నారు. మహిళా సంఘాల శ్రీనిధిలోన్స్ సర్వీసులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎమ్ రాంచందర్, శ్రీనిధి మేనేజర్ చందు, డీఎంసీ రాజేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు మహమూదా బేగం, కార్యదర్శి జ్యోతి, రాధిక, స్వరాజ్యలక్ష్మి, శివలీల, పుష్పలత, సువర్ణ, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు కొలువుదీరనున్న పాలకవర్గం

**జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం ఎంపిక**

**పాల్గొననున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**రైతులకు సేవ చేయడమే లక్ష్యంః చైర్మన్ మన్యం గోవర్ధన్‌రెడ్డి**



జడ్చర్ల మార్కెట్ యార్డులో వెలసిన ఫ్లెక్సీలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్28, ప్రభాతవార్తః** జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం గురువారం కొలువుదీరనున్నది. ఈమేరకు అధికార, మార్కెట్ యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. చైర్మన్‌గా మన్యం గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీదానిష్‌తోపాటు మరో 12మంది మెంబర్లుగా, మరో నలుగురు అధికారిక సభ్యులుగా ఉంటారు. సభ్యులు కడయ్య, వెంకటయ్య, శాగ శ్రీనివాస్, ఏ ప్రదీప్, మహ్మద్ సుభాన్ అలీ, బి వీరారెడ్డి, కొంగలి నాగరాజు, భానుప్రకాష్ రంగ, పీ వినోద్‌కుమార్, కే వెంకటేశ్వర్‌రెడ్డి, రామావత్ జవార్, కంచుకోట గోపాల్ కొలువుదీరనున్నారు. గతంలో మన్యం గోవర్ధన్‌రెడ్డి సతీమణికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా అవకాశం దక్కగా మళ్లీ ఇప్పుడు మన్యం గోవర్ధన్‌ను చైర్మన్‌గా అవకాశం దక్కడంతో రెండోసారి పాలకవర్గంలో పదవీ లభించనట్లైంది.

**ఈ నామ్‌తో గుర్తింపు..** జడ్చర్ల వ్యవసాయ మార్కెట్‌కు ఈనామ్‌తో ప్రత్యేక గుర్తింపు లభించింది. రాష్ట్రంలోనే పైలట్ ప్రాజెక్టుల్లో మూడో స్థానంలో నిలిచింది. దీంతో 2016 నుంచి మార్కెట్ వ్యవహారాలన్నీ, కొనుగోల్లు, అమ్మకాలు కూడా ఆన్‌లైన్ చేస్తున్నారు. జడ్చర్ల మార్కెట్‌కు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్నది. స్వాతంత్ర్యం రాకముందే 1936లో బాదేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 600 మెట్రిక్ టన్నులు రెండు, 5వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగగిన గోదాంలు ఉన్నాయి. ఈ నామ్‌తో వివిధ రాష్ట్రాలకు చెందిన ట్రేడర్స్ బిడ్‌లో పాల్గొని ఇక్కడి మార్కెట్‌లోని ధాన్యాన్ని కొనుగోలు చేసే అవకాశం ఏర్పడింది.

**రైతులకు అందుబాటులో ఉంటా..మన్యం గోవర్ధన్‌రెడ్డి, చైర్మన్ బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ**

రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా. మార్కెట్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటా. మాకు రెండు సారి అవకాశం రావడం సంతోషంగా ఉన్నది. కోట్లాది మందికి కడుపునిండా అన్నం పెట్టే రైతులకు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం. మార్కెట్ యార్డులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా పాలన సాగిస్తాం. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడే సంప్రదించాలి.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన ఆఫీస్ బేరర్స్



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త :** కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి రమణ నేతృత్వంలో నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ బుధవారం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలోతెలంగాణ కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శిబెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బోలాగోని జయ రాములు, వి. వెంకటేశ్వర్లు, గైని వెంకన్న, వల్లూరి గోవింద్, పి. అచ్చాలు, కార్యదర్శులు ఎస్. రమేష్‌గౌడ్, బూడిద గోపి, గాలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్‌ను అభినందించారు.

## ఐసిసి లెవల్ 3 సర్టిఫికెట్ సాధించిన జగదీష్‌రెడ్డిని అభినందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



జగదీష్‌రెడిని అభినందిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు28 ప్రభాతవార్త:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) గ్లోబల్ లెవల్ 3 కోచింగ్ పూర్తి చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావాసి కె. జగదీష్‌రెడ్డిని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ బుధవారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. తెలంగాణగ్రామీణ ప్రాంతాల నుండి నాణ్యమైన క్రికెటర్లని తయారు చేయాలనే ఉద్దేశంతో సెంటర్ ఫర్ క్రికెట్ ఎక్సలెన్స్ పేరుతో గత 6 సంవత్సరాల నుండి అంతర్జాతీయ ప్రమాణా లతో కూడిన అకాడమిని స్థాపించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆటగాళ్లను తయారు చేస్తూ మన ఆటగాళ్ల అంతర్జాతీయ స్థాయి లో కూడా పోటీ పడాలనే సదుద్దేశంతో ఐసిసి లెవల్ 3 కోచ్ కోరున్సను జగదీష్‌రెడ్డి విజయవంతంగా తెలుగు రాష్ట్రాల నుండి పూర్తి చేసిన ఘనత సొంతం చేసుకున్న సందర్భంగా అభినందించారు.

## తుర్కలపల్లి గ్రామాభివృద్ధికి జెడ్పీ నిధులు మంజూరు



ప్రొసిడింగ్‌ను అందజేస్తున్న ఠాకూర్ బాలాజీసింగ్

**కల్వకుర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** తుర్కలపల్లి గ్రామాభివృద్ధికి జెడ్పీ నుంచి రూ.3లక్షల నిధులను జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ మంజూరు చేశారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటిలో తుర్కలపల్లి గ్రామాభివృద్ధికై మంజూరు చేసిన రూ.3లక్షల నిధుల ప్రొసిడింగ్‌ను కల్వకుర్తి మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యంతో కలిసి గ్రామ సర్పంచ్ కృష్ణయ్యకు అందించారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసి జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌కు గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ బోజిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రామస్వామి, యాదయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, కనీసం 100 మంది విద్యార్థులకు రెండు టాయిలెట్స్ మాత్రమే నిర్మించి విశాలమైనటువంటి గదులు లేకుండా, కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఒకే గదుల్లో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు ఉన్నారు.

## నిరుపేద మహిళ కుటుంబానికి చేయూత



**కల్వకుర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వడ్డెర బస్తీకి చెందిన అరుణ అనే నిరుపేద మహిళ ఇటీవల ఆమె కుమారుడు మృతి చెందాడు. కుమారుడి మృతితో నిస్సాహాయ స్థితిలో ఉన్న అరుణ కుటుంబాన్ని బుధవారం మిత్ర ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించి చేయూతగా నిలిచారు. అరుణ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలోఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవం

**వనపర్తి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్ లో సేవ్ కాంగ్రెస్ హఠావో బుడ్డా అంటూ వేలాదిమందితో వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తిలో కొత్త అభ్యర్థి కావాలంటూ నూతన ఉత్సాహంతో దాదాపు 40మంది ఏళ్లుగా ఒక్కరే ప్రజలను విసిగిస్తూ ప్రతిసారి ఇదే ఆఖరి అంటూ ప్రతి ఎన్నికల్లో నాకే టికెట్ కావాలంటూ ఏ నాయకుడాని ఎదగనీయకుండా గూటం వేసుకొని కూర్చున్న వృద్ధ నాయకున్ని హఠావో అంటూ నూతన నాయకత్వంలో రేవంత్‌రెడ్డి వనపర్తిలో కూడా నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించాలని కోరుతూ ఈ జెండా పండుగను అతి ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. చిన్నారెడ్డి హటోవో కాంగ్రెస్ బచావో అంటూ ఎప్పుడు లేని విధంగా వందలాది మంది కదిలి వస్తున్న ఈ దృశ్యాన్ని చూసి రాజీవ్‌చౌక్ లోని ప్రతిఒక్కరు కాంగ్రెస్‌కు మంచిరోజులు వస్తున్నాయంటూ చర్చించుకోవడం ఎంతో ఘనంగా ఉందంటూ నాయకులు తెలిపారు. బీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్ మాజీ పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, రాష్ట్ర మహిళాప్రధాన కార్యదర్శి తిరుపతమ్మ, కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్యగౌడ్ మాజీ కౌన్సిలర్ కొండయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ చంద్రమౌళి, జిల్లా పట్టణ మండలనాయకులు దాదాపు 500 మందితో రాజీవ్ చౌక్‌లో జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు జరుపు కున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు వాల్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ సురేష్, తిరుపతయ్య, కురుమూర్తి, మద్రికుంట రాములు, యూత్‌కాంగ్రెస్ నాయకులుయాది, రాజు, గుమ్మడం రాజు, శ్రీరంగాపురం శ్రీహరి, పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ నూతన భవనానికి శంకుస్థాపన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్28, ప్రభాతవార్త:** రెడ్ క్రాస్ సేవలను మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరింపజేయాలని అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలు అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అనుసరిస్తున్న ఆదర్శప్రాయమైన మానవతా స్ఫూర్తిని మరింతగా వ్యాప్తి చేయాలని, అప్పుడే ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సేవలను అందుకోగలుగుతామన్నారు. బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ పట్టణంలోని నూతన ఎస్పీ కార్యాలయం సమీపంలో సర్వే నెం.29లో ఒక ఎకర 20 గుంటల స్థలంలో నూతన రెడ్ క్రాస్ భవనానికి స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర రెడ్ క్రాస్ కార్యదర్శి మదన్మోహన్‌రావులతో కలిసి జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్, ఎమ్మె ల్యేలు మాట్లాడుతూ నూతన జిల్లా నాగర్‌కర్నూల్‌కు రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించేందుకు ఒక కోటి అరవై లక్షల వ్యయంతో ఇప్పటికే అత్యున్నత యంత్రాలు వచ్చాయని, వాటిని తాత్కాలికంగా ఎక్కడ ఏర్పాటు చేయకుండా రెడ్ క్రాస్ సొంత భవనంలోనే ఏర్పాటు చేసేందుకు మంచి స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. వేగవంతంగా పనులు పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించి రెడ్ క్రాస్ భవనంతో పాటు ఓల్డ్ ఏజ్ హోమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌లాల్, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, రెడ్‌క్రాస్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీధర్, ట్రెజరర్ రాధకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబురావు, కౌన్సిలర్ అమృతమ్మ, రెడ్ క్రాస్ జూనియర్ కార్యదర్శి కుమార్, సభ్యులు కృష్ణారావు, దినకర్, ప్రసాద్, సాయిబాబు, లోక్యనాయక్, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## పౌల్ట్రీ పెంపకందారులకు చేయూత..



నాటు కోళ్లను పంపిణీ చేస్తున్న సామ్యా నాయక్

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పౌల్ట్రీ పెంపకందారులకు చేయూత అందించాలనే లక్ష్యంతో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో 31 యూనిట్ల లబ్దిదారులకు నాటు కోళ్ల పిల్లలను పంపిణీ చేసినట్లు జడ్పీటీసీ సామ్యా నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు పలు సంక్షేమ పథకాలను అందజేసి సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి మారారని అన్నారు. స్వయంఉపాధి పొందడానికి యువ రైతులకు లాభాదాయకంగా మారిన నాటు కోళ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. లబ్దిదారులు ప్రభుత్వానికి రూ.600 లు చెల్లించి సబ్సిడీతో నాటు కోళ్లను పొందారని అన్నారు. మండల పరిధిలోని మానజీపేట సోళీపూర్, కమలుద్దీన్‌పూర్, వెంకటంపల్లి, సూరాయపల్లి, మల్కాపూర్ గ్రామాలకు 31యూనిట్లు మంజూరైనట్లు వివరించారు. పౌల్ట్రీ రైతులు ప్రభుత్వం అందిస్తున్న సిబ్సడీ వినియోగించుకొని జీవనోపాధిపొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పశు వైద్యశాల సిబ్బంది రాఘవేందర్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 30న బీజేహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**వనపర్తి రాజీవ్‌చౌక్,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జనవరి 30 తేదీన బీజేహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీహెచ్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప మాట్లాడుతూ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సంఘం జనవరి 30రోజున ఆవిర్భవించి 20వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 21వ ఆవిర్భావ దినోత్సవ జెండావిష్కరణ కార్యక్రమం గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు, తెలంగాణలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగలా జరపాలని ఆయన బేడ బుడగ జంగం ప్రజలను కోరారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ, మండల, తాలూకా జిల్లాలలోని హక్కుల పోరాట సమితి వివిధ ప్రాంతాల సంఘం అధ్యక్షులు కార్యకర్తలు, నాయకులు, మేధావులు, కుల పెద్దలు, యూత్ ఫెడరేషన్ యువకులు విద్యార్థులు, మేధావులు, యావత్ నాయకులు బేడ బుడగ జంగాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మీ గ్రామాలలో, మండలాల్లో, జిల్లా కేంద్రాలలో ఉన్న కమిటీ హాల్ భవనం ముందు, సంఘ బోర్డుల దగ్గర ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమాన్ని జరుపుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా సంఘంలో ఉత్తమైన సేవలు అందించి, అమరులైనటువంటి నాయకులు ఐదు నిమిషాలు మౌనం పాటిస్తూ ఈ కార్యక్రమాలను జరపాలని ఆయన పిలుపునిచ్చారు.

## వ్యాధుల పట్ల గ్రామాల్లో అవగాహన..

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లమాయిపల్లి గ్రామంలో చైల్డ్ ఫండ్ ఆధ్వర్యంలో వ్యాధులపట్ల అప్రమత్తపై అవగాహన కల్పించారు. చైల్డ్ ఫండ్ ఇండియా సంస్థ జోనల్ సూపర్‌వైజర్ కృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు సీజనల్ వ్యాధులు హెచ్‌ఐవీ, టీబీ, సుఖ వ్యాధుల సంక్రమణపై జాగ్రత్తలు సూచించారు. 18-60 సంవత్సరాలు గల ప్రతి ఒక్కరు హెచ్‌ఐవీ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.



పీఎల్‌హెచ్‌ఐవీ వారిపై వివక్షత చూపించరాదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో గ్రామాల్లో వ్యాధులను దూరం చేయవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేషయ్య, ఉపసర్పంచ్ పద్మశ్రీ, వార్డు సభ్యులు నరేష్, మల్లేష్ గ్రామ పెద్దలు యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు సీఎఫ్ఐ సంస్థ సీఎల్‌డబ్ల్యూ కాశయ్య,ఆశ వర్కర్స్ రాజ్యలక్ష్మీ, భారతమ్మ, అంగన్వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 21 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2249 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2012 ధర పలికింది. అలాగే 18 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ కందులకు అత్యధికంగా రూ.6919 ధర పలికింది. అతితక్కువగా రూ.6209 ధర పలికింది. 16 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అతిఎక్కువగా కింటాల్ ఉల్లికి రూ.1770 ధర పలికింది. అతితక్కువగా రూ.1620 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## గ్రామాల సమగ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**వెల్దండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డిలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీపీ విజయజైపాల్‌నాయక్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాలాభివృద్ధికై వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతున్నారని,ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుదామని, మండల శాఖ అధికారులు వారి వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పత్యానాయక్, ఎంపీడీఓ మోహన్‌లాల్, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీటీసీలు మోతిలాల్‌నాయక్, చక్రవర్తితో పాటు తదితరులు ఉన్నారు.



# గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

**ఇటిక్యాల,డిసెంబరు 28 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సిసి రోడ్లు, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు వంటివి చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో రూ. 35 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, పాఠశాలలో కిచెన్ షెడ్ భవన నిర్మాణం కొరకు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ఎనిమిదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లెలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు, బిటి రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిదంగా రైతు వేదికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, 24 గంటలప్పుడురైతులకు ఉచిత విద్యుత్ సరఫరా, రైతు భీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గర్భవతులకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు, పాఠశాలలో మెరుగైన వస తులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుందని వచ్చిన నిధులతో గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు అధికారుల సమ క్షంలో అభివృద్ధి



వల్లూరు గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహాం

పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగడం లేదని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బారాస పార్టీ రాష్ట్ర యువ నాయ కుడు డా. అజయ్, గ్రామ సర్పంచ్ ఏసన్న, మండల రైతు సమన్వ సమితి అద్యక్షుడు,గ్రామ ఉపసర్పంచ్ గిడ్డారెడ్డి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, వివిధ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,వీరన్న,ఈదన్న,మల్లన్న, మధునాయుడు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్, బారాస పార్టీ నాయకులు నీలి శ్రీనివాసులు, శివుడు, గిరిధర్‌రెడ్డి, ధర్మారెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, యుగంధర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పరమేష్‌గౌడ్, ప్రభాకర్, పంచాయతీ రాజ్ ఏఈ పాండురంగారావు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికులు ప్రభుత్వ విధానాలపై సమైక్య ఉద్యమానికి సన్నద్ధంకండి

**డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సూర్యవంశం రాము.**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ ప్రైవేటు రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం సీఐటీయు జిల్లా కార్యలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు పీ.ఊషన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ భారతదేశంలోని రోడ్డు రవాణా కార్మికులందరికి ఒకే గొడుగు కిందకి తెచ్చే విధంగా ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్క్ ఫెడరేషన్ ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్/పని చేస్తున్నది. కార్మికుల ప్రయోజనాలను నెరవేర్చడానికి రవాణా కార్మికులను సమీకరించి వారి హక్కుల పోరాటానికి కృషి చేస్తుంది. దేశంలోని రవాణా కార్మికులను యూనియన్ లో చేర్చడానికి సంఘటితం చేసేందుకు నిరంతరం కృషి చేస్తుంది కానీ నేడు బీజేపీ ప్రభుత్వం మొత్తం రవాణా రంగాన్ని పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పడం కోసం 2014 సంవత్సరంలో ప్రారంభమైన రోడ్డు భద్రత బిల్లు 2019 జూలై 31న మోటారు వాహన చట్టం



మాట్లాడుతున్న డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సూర్యవంశం రాము

సవరణ బిల్లుగా రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం తమకున్న మందబలంతో ఆమోదించుకుందని అన్నారు. రాష్ట్రపతి ఆమోదం పొంది సెప్టెంబర్ 1నుంచి అమల్లోకి వచ్చింది 75ఏళ్ల స్వతంత్ర తరువాత మనం ఎప్పుడూ చూడరి దారుణమైన పరిస్థితి పట్టణాలలో పార్కింగ్ స్థలాలు కేటాయించడబలేదని అన్నారు. అన ధికార స్థలంలో వాహనం ఆపరనే సాకుతో డ్రైవర్లపై జరిమానా విధిస్తున్నారని అన్నారు . పోలీసు అధికారుల వేధింపులు ఎక్కుగానే ఉన్నాయని, వాహన స్క్రాపింగ్ పాలసీ, కాలుష్య ముసుగులో వ్యక్తిగత వాహనాలుఅయితే 15 సంవత్సరాలకు వాణిజ్య వాహనాలైతే 10సంవత్సరాలకు స్క్రాపింగ్ చేయాలని నిబంధనలను అమలులోకి తెచ్చింది 2030 నాటికి డీజిల్ వాహనాలను పూర్తిగా నిసేదించి ఎలక్ట్రికల్ వాహనాలనే వాడాలని ఆంక్షలు ప్రభుత్వం అమలు చేస్తుందని, బ్యాటరీ చార్జింగ్ ఒక పెద్ద సమస్య అని అన్నారు. రోడ్డు కార్మికుల సంక్షేమ పట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్రైవర్లు అందరు సమస్యల పరిష్కారం కోసం సంఘంలో చేరి సంఘటిత ఉద్యమాలకు సిద్ధం రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బాలకిషన్, రాజ్ కుమార్, జిల్లా నాయకులు గంగాధర్, నిరంజన్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, బాలస్వామి, శాంతయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో ముందుకెళ్లాలి

**సమాచార శాఖ కమిషనర్ శంకర్‌నాయక్**

**పీయూలో ఆర్‌టీఐ చట్టంపై అవగాహన**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,డిసెంబర్ 28,ప్రభాతవార్త:** లక్ష్యంతో పని చేస్తూ ముందుకు సాగాలని, మనకు లక్ష్యం లేకుంటే లక్ష్యం ఉన్న వాళ్లకోసం పని చేయాల్సి వస్తుందని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ శంకర్‌నాయక్ అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో బుధవారం ఆర్‌టీఐ చట్టం అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈమేరకు ముఖ్య అతిథిగా సమాచార శాఖ కమిషనర్ హాజరై మాటాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను మాట్లాడుతూ ఆర్‌టీఐ



కమిషనర్ శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న పీయూ వీసీ, రిజిస్ట్రార్ అధ్యాపక బృందం

చట్టం ఒక వెపన్ అని దాన్ని సరైన మార్గంలో ఉపయోగించాలన్నారు. దేశానికి ఎఅన్నం పెడుతూ రైతులు, మనల్ని రక్షిస్తూ సైనికులు తమ విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. విద్యార్థులు కూడా తమ విధిని సరైన మార్గంలో నిర్వర్తించాలన్నారు. తాను పాలమూరు యూనివర్సిటీలోనే బీఈడీ పూర్తి చేసినట్లు తెలిపారు. తన గురువు వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ సార్ సమక్షంలో ఒకే వేదిక పంచుకోవడం చాలా సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు బానిసలు కావొద్దన్నారు. దేశనాకి అత్యంత విలువైన యువశక్తి ఉందని దేశాభివృద్ధికి పాటుపడేలా యువత ముందకుసాగాలన్నారు. దేశానికి అతిచిన్న వయస్సులోనే సమాచార శాఖ కమిషనర్‌గా కావడానికి తాను పడ్డ కష్టం,శ్రమ,ఎంతోఉందని క్రమశిక్షణతో మెలిగితే తప్పక విజయం సాధిస్తారని వివరించారు. తెలంగాణలో చాలా మార్పులు వచ్చాయని అన్ని రకాల వసతులతో అత్యున్నత విద్యా, వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. గురుకులాలు, మెడికల్ కళాశాలలు, హాస్పిటళ్లు చాలా వరకు అందుబాటులో వచ్చాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగితే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు.సెక్షన్ 61,71,19(1),81జె,41బి తదితర సెక్షన్లపై అవగాహన కల్పించారు. పారదర్శక పాలనకు, జవాబుదారితనం ఉండాలనే ఉద్దేశంతోనే సెక్షన్లను రూపొందించి చట్టం చేసినట్లు గుర్తుచేశారు. అంతకముందు పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజామంగతయారు, బీసీ ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. కార్యమంలో ప్రొఫెసర్ పిండి పవన్ కుమూర్, అధ్యాపకులు అర్జున్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరు మధ్యలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం గురించి వనపర్తి తహసిల్దార్ రవీందర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి ఆయనకు వినతిపత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ శివారు ఇండ్ల మధ్య లోని రాయిగడ్డ ప్రాంతంలో సర్వేనెంబర్ 297/ఈ లో కొమలమ్మ అనే రైతు సంబందించి పట్టా వ్యవసాయభూమి ఉన్నది జీఓ ప్రకారం సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణానికి స్థలం గిఫ్ట్‌గా ఇవ్వడానికి ఒప్పుకుంది కావున ఇండ్ల మధ్యలో ప్రజల సౌకర్యార్థం ఆమె పట్టా భూమి గిఫ్ట గా ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని ఈ విషయాన్ని గతంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్ రెడ్డి దృష్టికి కూడా



తీసుకుపోవడం జరిదింది. కావున ప్రజలకు అందుబాటులో ప్రజల సౌకర్యార్థం కోట్లాది విలువ చేసే డాక్యు మెంట్లు రక్షణగా ఉంటుంది ఊరు మధ్యలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణం చేస్తే అందరికి బాగుంటుందని ఇట్టి వ్యవసాయ భూమికి నాలుగు వైపులా రోడ్ల సౌకర్యం ఉన్నది నఆవున ఇట్టి స్థలాన్ని పరిశీలించి రైతు ఉచితంగా ఇచ్చే ఈ భూమిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణం చేస్తే బాగుటుందని బుధవారం వనపరికత తహసిల్దార్ దృష్టికి, వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణం లో వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ అన్ని పార్టీల వారు ఆలోచించి ప్రజల సౌకర్యార్థం ఉండే స్థలంలో నిర్మాణం చేస్తే బాగుటుందని బి.కృష్ణ కోరారు.

## తరగతి గదిలో బోధన అభ్యసన సామాగ్రిని విరివిగా వినియోగించాలి

**ఊర్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** బోధన అభ్యసన సామాగ్రిని విరివిగా వినియోగిస్తూ తరగతి గదిలో బోధనలు చేపట్టాలని ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 9 పాఠశాలలకు టీఎల్‌ఎం మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన అభ్యసన సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధనలో గుణాత్మకమైన మార్పులు



బోధన అభ్యసన సామాగ్రిని పరిశీలిస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి వెంకటరమణ

తీసుకొని రావాలని, బోధన అభ్యసన సామాగ్రిని చక్కగా వినియోగిస్తూ బోధనను అర్థవంతం చేస్తూ విద్యార్థుల్లో తగిన అభ్యసన ఫలితాలను సాధించాలని కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు సూచించారు. కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయులు బోధన అనుభవాలను పంచుకోవడానికి మరియు సృజనాత్మకతముగా తయారు చేసిన బోధన అభ్యసన సామాగ్రి గురించి తెలుసుకోవడానికి తోడ్పడుతాయన్నారు.ఊర్కొండ మండల కేంద్రంలో జనవరి4వ తేదీన మండలస్థాయి టీఎల్‌ఎమ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీల నాయకుల చేరికలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతి పక్ష పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజిపేట మండలం ఎదిరపల్లి, ఎదిరపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజనపల్లి మండలం వసంతాపూర్ గ్రామానికి చెందిన బీజేపీనాయకులు వేర్వురుగా హైదరాబాద్



లోని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలోఎన్నడు అమలుకానీ సంక్షేమ పథకాలుఅభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ జాతీయ పార్టీగా త్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించ నుందని, ప్రధానిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. పార్టీలో చేరిన వారు ఎదిరపల్లి, తండా వాసులు మీసాలరవి,మీసాల శ్రీను, ప్రవీణ్, కృష్ణయ్య, పెంటయ్య, హన్మంతు, రాజు, శంకర్, చందు, రవి, భాస్కర్, లక్ష్మ, వసంతాపూర్ బిజనపల్లి వాసులు జగదీశ్వర్, మల్లేష్, సంతోస్, రమేష్, కృష్ణ, ఈశ్వర్, నాగేష్, రాజు, బాలస్వామి, మస్తాన్, హాజీబాబా,శశి, అశోక్, రవీందర్, మల్లేష్, వెంకట్‌స్వామి, ప్రతాప్‌లు చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కృషి

-ప్రాథమిక పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం అందజేత...

**వెల్దండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులని, వారికి ఆరోగ్యకరమైన వసతులు కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు బుధవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.5లక్షలతో కొనుగోలు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఫౌండేషన్ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డికి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ సాయి గత 4 రోజుల క్రితం మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని కల్వకుర్తి, వెల్దండ బైక్ మెకానిక్ అసోసి యేషన్స్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ.14వేల ఆర్థిక సహాయాన్ని అందిం చారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో మెకానిక్ అసోసియేషన్ సభ్యులు రాచూర్ గణేష్,వహిద్, హుస్సేన్, రవి,నరేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

## డీలర్ రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన తహసీల్దార్

**వెల్దండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పొనుగోటి రమేష్‌రావు ఇటీవల నీటి గుంతలో పడి మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని తహసీల్దార్ చంద్రశేఖర్ పరామర్శించి మృతుడు రమేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రవీందర్‌రావు, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు జంగయ్య, వార్డు సభ్యులు విష్ణువర్ధన్, గోపాలరావు, నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

## పాము కాటుతో గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

**కోయిల్‌కొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** పాముకాటుకు గురై గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాంపూర్ గ్రామానికి చెందిన పోగుల శంకరయ్య (38) గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడుగా పని చేస్తూ విధులు నిర్వహించేవాడు. 27వ తేదీన సాయంత్రం పోగుల శంకరయ్య తన స్నేహితులతో కలిసి వ్యవసాయ పొలానికి వెళ్లి వస్తుండగా గ్రామంలోని స్మశాన వాటిక దగ్గర శంకరయ్య కుడికాలుకు పాము కాటు వేయగా వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేస్తుండగా అప్పటికే ఆయన ఆరోగ్యం విషమించడంతో 28వ తేదీన మృతి చెందడం జరిగిందని మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనయ్య తెలిపారు.

## విద్యుద్ఘాతంతో యువరైతు మృతి

**బిజినేపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** వరినారు నాటేందుకు ట్రాక్టర్‌తో కరిగెట చేస్తుండగా ప్రమాదవశాత్తు 11 కెవి ఇనుప స్థంభానికి ఢీకొట్టడంతో వైర్లు తెగి మీదపడి రాజు నాయక్ (32) అనే యువరైతు మృతి చెందాడు. స్థానికులు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎర్రగుంట తండా పంచాయతీ పరిధిలో బద్దెతండాకు చెందిన మృతుడు ముడావత్ రాజు వరినాట్లు వేసేందుకు మడిని ట్రాక్టర్‌తో దున్నుతున్నాడు. పొలంలోని 33/11కెవి ఇనుప స్థంభాన్ని ట్రాక్టర్ అదుపుతప్పి ఢీకొట్టడంతో వైర్లు తెగి మీదపడి కరెంటు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టు పక్కల వాళ్లు గమనించి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య భారతి, ఇద్దరు ఆడపిల్లలుఉన్నారు. ఈఘటనపైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ ఓబుల్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం

**వెల్దండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలోని కోట మైసమ్మ ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మండల పార్టీ



అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పర్వత్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, శేఖర్, వెంకటయ్య, ఎర్ర శ్రీను, రషీద్, పుల్లయ్య, హమీద్, రమేష్, పురుషోత్తం, అంజయ్య, శివనాయక్ తదితరులు ఉన్నారు.